స్థలాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఎంహెచ్‌వో గాయత్రిదేవి

గుమ్మడిదలలో వంద పడకల దవాఖాన

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

గుమ్మడిదల, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలో వంద పడకల దవాఖాన ఏర్పాటుకు జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలించారు. శుక్రవారం మండల నాయకులు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వంద పడకల దవాఖాన ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేయడంతో నివేదికను సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో గుమ్మడిదల పీహెచ్‌సీని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, వైద్యాధికారి గాయత్రీదేవి సంబంధిత అధికారులతో కలిసి శనివారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారికి సమీపంలో పీహెచ్‌సీ ఉండడంతో అత్యవర వైద్యసేవల(ట్రామా)ను ఏర్పాటు చేయాలా? 30 పడకలా? 50 పడకలా? వంద పడకల దవాఖానగా ఆధునీకరించాలా అనే అంశంపై చర్చించినట్లు తెలిపారు. సర్వేయర్‌తో పీహెచ్‌సీ స్థలాన్ని సర్వే చేయించి నివేదికను సిద్ధం చేయాలని తహసీల్దార్ గంగాభవానిని ఆదేశించారు. సర్వేయర్ యాదయ్య సర్వే చేశారు. ఆదివారం పూర్తి నివేదికను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఎంపీడీవో ఉమాదేవి, డీసీహెచ్‌ఎస్ సంగారెడ్డి, టీజీఎంఎస్ ఐడీసీ, ఈఈ రవీందర్‌రెడ్డి, ఆర్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌లను ఆన్‌లైన్ చేయాలి

హెచ్‌ఎండీ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. 26 ఆగస్టు 2020 లోపు ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సంబంధిత అధికారులకు సహకరించాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించి లాండ్‌ను రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించారు. భూమి విలువను బట్టి 10శాతం ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించవలసి ఉంటుందన్నారు. పట్టభూములో ప్లాటు కొనుగోలు చేసిన వారికి ఎల్‌ఆర్‌ఎస్ ఎంతో ప్రయోజనకరంగా మారబోతున్నదని తెలిపారు. తహసీల్దార్ గంగాభవాని ఉన్నారు.

సెంట్రల్ జైల్ తనిఖీ

కంది, సెప్టెంబర్ 21: కందిలోని సెంట్రల్ జైల్‌ను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి(సీనియర్ సివిల్ జడ్జి) రమేశ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైల్‌లోని బరాక్, గదులు, వంటశాలను పరిశీలించారు. జైలులో ఉన్న సదుపాయాలు, భోజనం, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలతో మాట్లాడి సమయానికి బెయిల్, ములాఖత్ అందుతున్నాయా అని ఆరాతీశారు. కేసుల పరిష్కారానికి న్యాయవాదులు లేని వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థలకు

కంది సెంట్రల్ జైల్‌లోని వంటలను పరిశీలిస్తున్న జడ్జి రమేశ్

అర్జీ పెట్టుకుంటే ఉచిత న్యాయ సేవలు పొందేందుకు న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. జైల్ సూపరింటెండెంట్, సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

బాపూజీ జయంతికి సెలవు ప్రకటించాలి

సంగారెడ్డి, సెప్టెంబర్ 21: స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి, పద్మశాలి సమాజం ఆరాధ్యుడు ఆచార్య కొండా లక్ష్మణ్ జయంతిని సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పెర వెంకట హరిహర కిషన్ కోరారు. శనివారం పట్టణంలోని ఫల పరిశోధన కేంద్రం(కొండా లక్ష్మణ్ ఉద్యాన వన విశ్వవిద్యాలయం)ప్రధాన ద్వారం దగ్గర గల బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు పండరి, ప్రధాన కార్యదర్శి అశోక్, విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ సుచిత్ర, విశ్వవిద్యాలయం ఉద్యోగులు, సిబ్బందితో పాటు పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు గంజి మంజులత, కోశాధికారి పుండరీకం, రాఘవులు, యాగ్ని మురళి, యాదగిరి, వెంకటేశం, వెంకటాపురం జీవన్ పాల్గొన్నారు.

లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో..

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఫలపరిశోధన కేంద్రం వద్ద ఉన్న బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర, ప్రధాన కార్యదర్శి మహేశ్‌కుమార్, సహ కార్యదర్శి పాండు రంగం, శ్రీకాంత్, సాయి వరాలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 21: తెల్లాపూర్ నుంచి ఉస్మాన్‌నగర్‌కు వెళ్లే లింకు రోడ్డుని బాగు చేయాలని గేటెడ్ కమ్యూనిటీ వాసులు శనివారం రోడ్డుపైకి వచ్చి ధర్నా చేశారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా సమస్య పరిష్కారం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీనా అధ్యక్షుడు ఈశ్వరిగారి రమణ ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ తెల్లాపూర్ నుంచి ఉస్మాన్‌నగర్ మైఫేయిర్ లింకురోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని, ఈ రోడ్డుపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చుట్టుపక్కల విపరీతమైన కన్

ధర్నా చేస్తున్న గేటెడ్ కమ్యూనిటీ వాసులు

స్ట్రక్షన్స్ జరుగుతుండడంతో రోడ్డు పూర్తిగా పాడైపోయిందన్నారు. రోడ్డు బాగా లేకపోవడంతో స్కూల్ బస్సులు కూడా రావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాగుచేయించాలని కోరారు.

బీఆర్ఎస్ నేతకు ఎమ్మెల్యే పరామర్శ

జహీరాబాద్, సెప్టెంబర్ 21: జహీరాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ముత్యాల చందు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అతడిని పరామర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని జూబ్లిహిల్స్ అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు చందును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ నాయకులు తంజీం, నామ రవికిరణ్ తదితరులు ఉన్నారు.

ముత్యాల చందును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్‌కు పరామర్శ

నారాయణఖేడ్, సెప్టెంబర్ 21: అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొంది కోలుకున్న నారాయణఖేడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ సువర్ణశెట్కార్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సువర్ణశెట్కార్ తనయుడు అభిషేక్ శెట్కార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నగేశ్, ఎంఏ నజీబ్, వితల్, ఏకినాథ్‌రావు, ఉబేద్ ఉన్నారు.

కార్యకర్తకు నివాళి

సిర్గాపూర్, సెప్టెంబర్ 21: మండలంలోని కడ్పల్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రాములు పటాన్‌చెరు వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కార్యకర్త ఇంటికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఓదార్చారు. మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరావు, మాజీ సర్పంచ్ భూంరెడ్డి, నాయకులు నాగరాజు, బాలయ్య, వంశీ ఉన్నారు.

సువర్ణశెట్కార్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

భారీ వర్షం.. ఆందోళనలో రైతన్న

- పంటపొలాలకు తీరని నష్టం
- పొంగిపొర్లిన వాగులు, వంకలు
- నాగదార్‌లో పిడుగుపాటుకు 20 మేకలు మృతి
- జహీరాబాద్, బీదర్ రోడ్డు మార్గంలో ఆర్టీసీ బస్సులపై కూలిన చెట్లు

జహీరాబాద్: ఉధృతంగా ప్రవహిస్తున్న మామిడి వాగు

కోహీర్: కోహీర్-కవేలి మధ్య నారింజ వాగు

జహీరాబాద్/కోహీర్/నిజాంపేట్/రాయికోడ్, సెప్టెంబర్ 21: జిల్లాలో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. శనివారం కురిసిన గాలివానకు రైతులు ఆందోళన చెందుతున్నారు. నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌తోపాటు మొగుడంపల్లి, ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల పరిధిలో భారీ వర్షం కురిసింది. వాగులు, వంకలు, కుంటలు, చెక్‌డ్యాంలు పొంగి పొర్లాయి. చెరువులు, ప్రాజెక్టుల్లోకి వరద నీరు చేరింది. న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్-ఎల్లోయి గ్రామాల శివారులోని మామిడివాగు లోలెవల్ కల్వర్టుపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. ఆయా మండలాల్లో సోయాబీన్, పత్తి తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. జహీరాబాద్, బీదర్ రోడ్డు మార్గంలో నారింజ వాగు ప్రాజెక్ట్ వద్ద గాలివానకు చెట్లు రెండు తెలంగాణ ఆర్టీసీ బస్సులపై కూలిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు జేసీబీ సహాయంతో ఆ చెట్లను తొలిగించారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కోహీర్‌లో వరద నీటితో నారింజవాగు ప్రవహించింది. నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల పరిధిలోని నాగదార్‌లో దుద్దాల మాణిక్యంకు చెందిన 20 మేకలు పిడుగుపాటుకు మృతిచెందాయి. మేకల మృతితో రూ.3 లక్షల వరకు నష్టపోయానని, ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు బోరున విలపించాడు.

నిజాంపేట: చనిపోయిన మేకల వద్ద బోరుమంటున్న యజమాని మాణిక్యం

రాయికోడ్: బ్రిడ్జిపై కూలిన దిమ్మెలు.. ప్రమాదకరంగా మారిన వంతెన

వేంకటేశ్వరుడి ఆదాయం రూ.4.6 లక్షలు

గుమ్మడిదల, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలోని శ్రీదేవీభూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కించారు. శనివారం ఆలయ హుండీని ఆలయ కమిటీ అధ్యక్షుడు పడమటి లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు, మాజీ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి సమక్షంలో లెక్కించగా రూ.4.60 లక్షల ఆదాయం వచ్చినట్లు అధ్యక్షుడు తెలిపారు.

ఎల్‌వోసీ అందజేత

సదాశివపేట, సెప్టెంబర్ 21: సీఎంఆర్ ఎఫ్ ద్వారా లక్షా పది వేల విలువైన ఎల్‌వోసీని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మంజూరు చేయించారు. పట్టణానికి చెందిన షహీద్ బేగం హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. శనివారం మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఖలీమ్ పటేల్ బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీని అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌వోసీని మంజూరు చేయించిన ఎమ్మెల్యే, కోఆప్షన్ సభ్యుడు ఖలీమ్ పటేల్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వెలుగు సీసీపై విచారణ

కల్హేర్, సెప్టెంబర్ 21: బ్యాంకు రుణాలు ఇప్పించినందుకు డ్వాక్రా మహిళల వద్ద వెలుగు సీసీ డబ్బులు తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు రావడంతో డీఆర్‌డీఏ డీపీఎం పైనాన్స్ కొమురయ్య, పీడీసీసీ రామకృష్ణ మార్డి గ్రామంలో విచారణ చేపట్టారు. మండలంలోని మార్డి గ్రామంలో 42 డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. సీసీ అరుణ బ్యాంకు రుణాలు ఇప్పించినందుకు రూ.2 వేల నుంచి రూ.6 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. రుణాలు ఇప్పించే బాధ్యత ఆమెదే అయినప్పటికీ తమ వద్ద డబ్బులు తీసుకొని ఇబ్బందులకు గురిచేస్తున్నదని మహిళలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టారు. జొన్నలు కొనుగోలు చేసినప్పుడు రైతుల దగ్గర రూ.1,500 తీసుకుందని రైతులు సైతం అధికారులకు చెప్పారు. డ్వాక్రా సంఘాల మహిళలు, రైతులు తెలిపిన వాంగ్మూలాలను రికార్డు చేసుకొని ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

రుద్ర దాబా యజమాని అదృశ్యం

గుమ్మడిదల, సెప్టెంబర్ 21: గుమ్మడిదల టోల్ ప్లాజా సమీపంలో రుద్ర పేరుతో దాబా నిర్వహిస్తున్న మండలంలోని కొత్త పల్లికి చెందిన గడ్డమీది మల్లేశ్‌గౌడ్ అలియాస్ మహేశ్‌గౌడ్ అదృశ్యమయ్యాడని ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మల్లేశ్‌గౌడ్ భార్య మాధురితో కలిసి గండిమైసమ్మలో నివాసముంటున్నాడు. శనివారం 12.30 గంటలను దాబాకు వెళ్లాడు. అరగంట తర్వాత భార్య మాధురి రైస్ పెట్టాలా అని ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయలేదు. వాట్సాప్ ద్వారా మెసేజ్ పెడితే.. నాకోసం ఇదే చివర ఏడుపు అని రిప్లై వచ్చింది. కంగారు పడిన మాధురి దాబాలో ఉన్న వారికి ఫోన్ చేయగా 10 నిమిషాల క్రితం వచ్చి వెళ్లాడని సమాధానమిచ్చారు. తర్వాత ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ స్విచ్‌ఆఫ్ వచ్చింది. బంధువులకు, తెలిసిన వారికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. ఎంతకూ ఆచూకీ లభించకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆచూకీ తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు

సిర్గాపూర్, సెప్టెంబర్ 21: మండలంలోని చీమల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేశామని హెచ్ఎం సంపత్ తెలిపారు. బడిలో 51 మంది విద్యార్థులు చదువుతుండగా గత నెలలో జరిగిన సమావేశంలో విద్యార్థులకు స్పోర్ట్స్ అవసరమని గుర్తించిన పేరెంట్స్ స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. వారంలో రెండు రోజులు స్పోర్ట్స్ డ్రెస్సులో వస్తారని తెలిపారు. ఉపాధ్యాయుడు నర్సు గొండ, సిబ్బంది ఉన్నారు.

క్వారీ అనుమతులు రద్దు చేయాలి

జిన్నారం, సెప్టెంబర్ 21: మండలంలోని రాళ్లకత్వ శివారులో రైతులకు కేటాయించిన అసైన్డ్ భూములో కొత్తగా క్వారీ, క్రషర్ ఏర్పాటు చేస్తుండడంపై రాళ్లకత్వ గ్రామస్తులు సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూములో క్రషర్, క్వారీ ఏర్పాటుకు సంబంధిత శాఖల అధికారులు కేటాయించారని తెలిపారు. అసైన్డ్ భూముల పత్రాలు, క్వారీ, క్రషర్‌కు అధికారులు ఇచ్చిన అనుమతి పత్రాలను సీఎంకు అందజేశారు. క్రషర్ ఏర్పాటు వద్దని ప్రజాభిప్రాయ సేకరణలో మూకుమ్మడిగా చెప్పామని, కలెక్టర్, మైనింగ్, తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులకు క్వారీ, క్రషర్ ఏర్పాటు చేయొద్దని రాతపూర్వకంగా ఎన్ని వినతులు ఇచ్చినా పనులు ఆగడం లేదన్నారు. క్వారీకి కేటాయించిన ప్రాంతంలో మొండి కుంట, నీటి కాల్వ, చెక్

సీఎం నివాసం వద్ద అధికారులతో మాట్లాడుతున్న రాళ్లకత్వ గ్రామస్తులు

డ్యాంలు ఉన్నాయని, క్రషర్ ఏర్పాటు చేస్తున్నది రైతుకు కేటాయించిన అసైన్డ్ భూమిలో అని పూర్తి వివరాలు అందజేశారు. ఇప్పటికే ఇక్కడున్న క్వారీ, క్రషర్లతో ఐదు గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. కొత్తగా క్రషర్, క్వారీ ఏర్పాటు చేస్తే రైతులు పంటలు పండించుకోలేరని, ప్రజలు అనారోగ్యాలకు గురవుతారన్నారు. దయచేసి క్వారీ, క్రషర్ అనుమతులు రద్దు చేసి గ్రామస్తులను కాపాడాలని కోరారు.

ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటు చేయాలి

నారాయణఖేడ్, సెప్టెంబర్ 21: నారాయణఖేడ్‌లో ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఐ ఆధ్వర్యంలో రాజీవ్‌చౌక్ వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో మూడు లక్షల జనాభా ఉందని, స్థానికంగా ఆర్టీఏ కార్యాలయం లేకపోవడంతో జహీరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. దీనికి తోడు ఆర్టీఏకు సంబంధించి ఏ అవసరం వచ్చినా సమయంతో పాటు డబ్బులు వృథా అవుతున్నాయని తెలిపారు. చాలా లైసెన్స్‌లు లేకుం

సంతకాలు సేకరిస్తున్న సీపీఐ నాయకులు

డానే వాహనాలు నడుపుతున్నారని, నారాయణఖేడ్‌లో ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి, నాయకులు దత్తురెడ్డి, అశోక్, సతీశ్, అశోక్, రాము తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

అందోల్, సెప్టెంబర్ 21: మల్టీపర్పస్ విధానంతో పంచాయతీ కార్మికుడు లక్ష్మణ్ చనిపోయాడని, తక్షణమే అతడి కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. శనివారం లక్ష్మణ్ మృతదేహంతో జోగిపేట దవాఖాన ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానంతో కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారని, లక్ష్మణ్ మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాల

హామీపత్రం అందజేస్తున్న అధికారులు

న్నారు. విద్యుత్ శాఖ నుంచి రూ.5 లక్షలు చెల్లించడంతోపాటు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.2.30 లక్షల ఇన్సూరెన్స్ అమలుచేస్తామని ఎంపీడీవో, ఎంపీవో, విద్యుత్ ఏఈ రాతపూర్వకంగా రాసి హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

దళితుల ఇండ్ల స్థలాలను కాపాడాలి

సంగారెడ్డి, సెప్టెంబర్ 21: దళితుల ఇండ్ల నిర్మాణానికి ఇచ్చిన స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో రాజు, తహసీల్దార్ దేవిదాస్‌లకు వినతిపత్రం అందజేశారు. శనివారం మండల పరిధిలోని గౌడిచర్ల గ్రామానికి చెందిన దళితులు కేవీపీఎస్ నాయకుల ఆధ్వర్యంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ గౌడిచర్లలో 50 ఏండ్ల క్రితం రైతులకు చెందిన నాలుగు ఎకరాల పట్టాభూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి గ్రామంలో దళితుల ఇండ్ల స్థలాలకు కేటాయించిందన్నారు. వారికి పట్టాతోపాటు పోజిషన్ చూపించిందని తెలిపారు. ధరణిలో పట్టాదారు పేరు రావడంతో భూ యజమాని కుటుంబసభ్యులు ఎకరంన్నరను ఇతరులకు విక్రయించారని, దళితుల

ఆర్డీవో రాజు వినతిపత్రం అందజేసిన గౌడిచర్ల గ్రామ దళితులు, కెవిపిఎస్ నాయకులు

ఇండ్ల స్థలాలు అని తెలిసి కూడా రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ చేశారన్నారు. దళితులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో దళితులు బేగరి రమేశ్, బాలయ్య, సామయ్య, రవి, ప్రసాద్, శోభ, అనంతి, శ్రీనివాస్, కిరణ్, సురేశ్, ప్రభాకర్ ఉన్నారు.

సమయానికి బస్సులు నడపాలి

సంగారెడ్డి, సెప్టెంబర్ 21: గ్రామాల నుంచి ఉన్నత చదువులకు పట్టణాలకు వచ్చే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని సమయానికి బస్సులు నడపాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని ఆర్టీసీ డీఎం కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయానికి బస్సులు లేక గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొండాపూర్ మండలం మల్కాపూర్, మల్లెపల్లి, గొల్లపల్లి, గుంతపల్లి, మునిదేవునిపల్లి మీదుగా మైతాబ్‌ఖాన్ గూడ వరకు బస్సు ఒక్కటే ఉందని, అది విద్యార్థులకు సరిపోవడం లేదన్నారు. ఒక్క ట్రిప్పు

ధర్నా చేస్తున్న నాయకులు, విద్యార్థులు

లోనే 150 నుంచి 200 మంది విద్యార్థులు వెళ్లాల్సి వస్తున్నదని, అధిక లోడుతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ఆర్టీసీ అధికారులు సమస్యను గుర్తించి అదనపు ట్రిప్పులు పడపాలని కోరారు. ధర్నాలో డివిజన్ నాయకులు బన్నీ, సాత్విక, సిద్దు, సాయి, సురేశ్, ఆకాశ్, నిర్మల, పమ్మీ, మల్లేశ్వరి, సిద్దేశ్వరి, సాయిల్, ప్రణయ్ పాల్గొన్నారు.

అక్టోబర్ 29న ఓటరు జాబితా విడుదల

సంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 21: ఓటరు జాబితా డ్రాఫ్ట్‌ను అక్టోబర్ 29న ప్రకటించనున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం ప్రకటనలో తెలిపారు. నవంబర్ 9, 10 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరూ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 28 వరకు ఓటు జాబితాలో అభ్యంతరాలపై దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. తుది ఓటరు జాబితా ప్రకటన కోసం బీఎల్‌వోలు, సూపర్వైజర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ నెల 26లోగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలన్నారు. డ్రాఫ్ట్ రోల్‌లో తప్పులు లేకుండా తుది ఓటరు జాబితా ప్రకటన సులభతరమవుతుందన్నారు. రాజకీయ పార్టీల నాయకులు, మహిళా సంఘాల సభ్యులతో ఓటరు నమోదుపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నిజాంపేట్, సెప్టెంబర్ 21: దవాఖాన ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి లబ్ధిదారుడికి అందజేశారు. సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన నిజాంపేట్ గ్రామానికి చెందిన బేతి పోచయ్య కుమారుడు రాజుకు ప్రమాదం జరుగగా వారికి మంజూరైన రూ.20 వేల చెక్కును శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజు తండ్రి బేతి పోచయ్యకు మంజూరైన చెక్కును అందజేశారు. లింగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రాధాకిషన్, తాహేర్, జాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గంతో కేసులు సత్వర పరిష్కారం

జహీరాబాద్, సెప్టెంబర్ 21: రాజీమార్గంతోనే కేసులు సత్వరం పరిష్కారమవుతాయని జహీరాబాద్ మున్సిఫ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ అన్నారు. శనివారం రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో బ్యాంకు అధికారులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించని వారు వన్‌టైం సెటిల్‌మెంట్ పద్ధతిలో పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో బార్ ప్రసిడెంట్ గోపాల్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: ZAHEERABAD
O.S. No. 24 OF 2024

Between:-
Madhukar Malgani ...Plaintiff
AND
Anees Begum and others ...Defendants

To,
1. Layak Ali, S/o. Late Wahed Ali, Aged about 44 years, Occ: Farmer, R/o. H.No. 2-81/4, Shaikapur, Zaheerabad, Sangareddy district, Telangana State-502220.
2. Mohamed Rashed Ali, S/o. Late Wahed Ali, Aged about 42 years, Occ: Farmer, R/o. H.No. 2-81/4, Shaikapur, Zaheerabad, Sangareddy district, Telangana State. 502220.

Whereas the above-named plaintiff have filed the above Suit against you and other defendants for declaration of the Registered Sale deed doc. No.250/2021 is fraudulent, null and void

You are hereby ordered to appear in the above-named court in person or through Advocate on 04.10.2024 at 10:30 A.M. failing which the matter will be decided on merits.

//By order of the court/ /
Sri. Ashok Patil, Jagadish,
Advocates,
H.No:2-1-171, N.G.O'S Colony
Zaheerabad, Dist Sangareddy.
Place: Zaheerabad,Date: 21-09-2024.

PUBLIC NOTICE

The general